క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉండాలి

రైల్వేకోడూరు అర్బన్ : ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా వ్యసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డిలు మంగళవారం పేర్కొన్నారు. స్థానిక డాల్ఫిన్ డెల్ స్కూల్‌లో ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్, ఎస్సీ కార్పొరేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో రైతులకు రైతులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో జెట్పీటీసీ రత్నమ్మ, ట్రైనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

6లోపు పాఠశాలలో చేరాలి

లక్కిరెడ్డిపల్లె : ఏపీ మోడల్ స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తు చేసుకొని ఎంపికైన విద్యార్థులు ఈనెల 6వ తేదీలోపు పాఠశాలలో సర్టిఫికెట్లు అప్పగించి చేరాలని ప్రిన్సిపాల్ కోమటి రెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు. 6వ తేదీలోపు చేరకపోతే సీట్లు వేరేవారికి కేటాయిస్తామని వారు తెలిపారు.

నేడు హౌసింగ్‌పై సమావేశం

రామాపురం : మండల కేంద్రంలోని సభా భవనంలో బుధవారం మధ్యాహ్నం 3గంటలకు హౌసింగ్, బిల్లుల చెల్లింపుపై ఉపాధి సిబ్బంది, సచివాలయం ఇంజనీర్లకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హైదర్‌వలి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి తప్పక హాజరుకావాలని సూచించారు.

అంతర్జాతీయ పోటీలకు కోడూరు విద్యార్థి


ఉమేష్ రిషి

రైల్వేకోడూరు : దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు కోడూరు పట్టణం కొత్త బజార్‌కు చెందిన సోడిశెట్టి ఉమేష్ రిషి ఎంపికయ్యాడు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి అండర్–17 విభాగంలో పోటీలలో ఉమేష్ ప్రతిభ కనబరిచాడు. జులై 30 నుండి ఆగష్టు 5 వరకు దుబాయ్‌లో పోటీలు జరుగనున్నాయి.

ఉద్యోగికి బదిలీ సహజమే


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

రామాపురం : విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమేనని కొండావాండ్లపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధారాణి అన్నారు. మండలంలోని కొండావాండ్లపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు షామీర్‌బాష, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రామానుజం, వాణి, పిచ్చిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఓపీఆర్‌డీకి వీడ్కోలు


ఘనంగా వీడ్కోలు పలుకుతున్న అధికారులు

ఓబులవారిపల్లె : ఓబులవారిపల్లె ఈఓపీఆర్‌డీగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న కృష్ణమూర్తికి పంచాయతీ సిబ్బంది, నాయకులు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. కృష్ణమూర్తి గత ఐదు సంవత్సరాలుగా మండలంలో ఈఓపీఆర్‌డీగా పనిచేస్తున్నారు. సాధారణ బదిలీలో భాగంగా ఆయన చిత్తూరు జిల్లాకు బదిలీ నిమిత్తం వెళ్లారు. ఎంపీడీఓ విజయరావు, అధికారులు, సిబ్బంది కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఘర్షణ


ఘర్షణ పడుతున్న వారిని పక్కకు లాగుతున్న రెవెన్యూ సిబ్బంది

సంబేపల్లె : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఇరు వర్గాలు ఘర్షణ పడ్డ సంఘటన చోటు చేసుకొంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు దేవపట్లకు చెందిన షేక్ అక్బర్‌బాషా, షేక్ సలీమ్ రాయచోటి చెన్నముక్కపల్లెకు చెందిన షేక్ అలీసాహెబ్, రషీద్‌లకు దేవపట్ల గ్రామంలో భూమి ఉండేది. ఈ క్రమంలో మంగళవారం భూ సమస్యపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులతో ఇరు వర్గాలు మాట్లాడుతూ ఒకరిపై ఒకరు పిడుగుద్దులు, చెప్పులతో దాడి చేసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది ఇరువర్గాలను పక్కకు లాగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. రెవెన్యూ అధికారుల తప్పిదం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

బ్రహ్మాండం.. తాళ్లపాక బ్రహ్మోత్సవం


తాళ్లపాక బ్రహ్మోత్సవాలలో ఒకే వేదికపై శ్రీసిద్దేశ్వరస్వామి, శ్రీ చెన్నకేశవస్వామి వార్ల కల్యాణోత్సవం

రాజంపేట : తాళ్లపాక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఒకే వేదికపై చెన్నకేశవస్వామి, శ్రీ సిద్దేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా కొనసాగింది. టీటీడీ అర్చకస్వాములు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ముందుగా శ్రీ సిద్దేశ్వర స్వామి, కామాక్షి అమ్మవారి ఉత్సవ మూర్తులను, శ్రీదేవి, భూదేవి, శ్రీ చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను సుందర్బంగా అలంకరించి కల్యాణ వేదికపై కొలువుతీర్చి కల్యాణ క్రతువును నిర్వహించారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన సంకీర్తనలు ఆద్యంతం భక్తులను కట్టిపడేశాయి. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, గురుస్వామియాదవ్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టరు నాగసుబ్బారెడ్డి, విజిలెన్స్ ఇన్‌చార్జి గంగులయ్య, సర్పంచి శ్యామనబోయిన గౌరీశంకర్, హిందు దర్మప్రచారపరిషత్ జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు, ధర్మాచార్యులు గంగనపల్లె వెంకటరమణ, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివార్లను గజవాహనం ఊరేగించారు.

మేడా ఆధ్వర్యంలో వేలామందికి అన్నదానం

ఎంఆర్‌కెఆర్ సంస్థ నేతృత్వంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. సిద్దవటం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే సోదరుడు మేడా మధురెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాదాల పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు.

టీటీడీ ఆధ్వర్యంలో సౌమ్యనాథాలయం అభివృద్ధి – ఎమ్మెల్యే మేడా

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో సౌమ్యనాథాలయం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఒంటిమిట్ట రామాలయం, తాళ్లపాక, నందలూరులోని సౌమ్యనాథాలయం బ్రహ్మోత్సవాలను టీటీడీ వైభవంగా నిర్వహిస్తోందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీసుబ్బారెడ్డిలకు కృతజ్ఞతలనుతెలియచేశారు. సౌమ్యనాథుని ఆశీస్సులు ముఖ్యమంత్రికి మెండుగా ఉండాలని ప్రార్థించామన్నారు.


అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడా


స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పోస్తున్న దృశ్యం

న్యాయవాదుల సమస్యలను పరిష్కరించండి


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రాయచోటి టౌన్ : న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ, సమస్యలను పరిష్కరించాలని ఐఏఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్) ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం కోర్టు ఆవరణంలో వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ కింద ఉన్న రూ.5 లక్షలను రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. యువ న్యాయవాదులకు లా నేస్తం ప్రతి నెలా అందేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయస్థానాలలో కనీస మౌలిక వసతుల కల్పన నిధులు కేటాయించాలి కోరారు.

ఆశ వర్కర్లకు శిక్షణా కార్యక్రమం


ఆశ వర్కర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుల్లంపేట : గర్భిణుల రక్తహీనత పరీక్షలు చేసే విధానంపై ఆశ వర్కర్లకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మనోజ్ చంద్ర ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు రక్తహీనత పరీక్షలు ఏ విధంగా చేయాలనే దాని గురించి ఆశ వర్కర్లకు వివరించారు. 7 కంటే తక్కువ ఉండే వారిని జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయిస్తామన్నారు. ఆశ వర్కర్ల ప్రతిరోజు విధులను అప్‌డేట్ చేయడం గురించి తెలియజేశారు. ప్రతి సోమవారం, గురువారం రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ చికిత్సలు చేస్తుంటారని అక్కడికి వెళ్తే మహిళలకు ముందుగానే రక్తపరీక్షలు నిర్వహించి వారికి రక్తం అభివృద్ధి చెందడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కుష్టువ్యాధి నివారణకు కుష్టువ్యాధిపై సర్వే నిర్వహించి మచ్చలు ఉన్నవారిని గుర్తించి వారికి చికిత్సలు చేయడం, ఫంగల్ ఇన్ఫెక్షన్ ఉన్న వారికి చికిత్సలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఆరోహరమ్మ, సీహెచ్ఓ రాజ, సూపర్‌వైజర్లు మహేష్ కుమార్, కుమారి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో విద్యావంతులైన నిరుద్యోగులు ఉద్యోగం కావాలంటే పోరాడి సాధించుకోవలసిందేనని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎల్.వెంకటేష్, జక్కల వెంకటేష్‌లు పిలుపునిచ్చారు. జూలై 6న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సోమవారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగాఉన్న ఉద్యోగాలన్నింటిని వెంటనే భర్తీచేయాలన్నారు. ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన ఎస్సై,పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్‌ఈవెంట్స్ నిర్వ హించాలన్నారు. ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత, నిరుద్యోగులు, విద్యావంతులు తరలిరావాలంటూ వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు అరుణ్‌కుమార్, తిరుమల, దేవ, ప్రసాద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

‘ఆశ’లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

రాయచోటి అర్బన్ : ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ అనుబంధ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఇన్‌చార్జ్ యం.గంగాధర్ డిమాండ్ చేశారు. ఆశ డేను పురస్కరించుకుని పట్టణంలోని యూపీహెచ్‌సీలు, పీహెచ్‌లలోని ఆశ కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులను భర్తీచేయాలని, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అదనంగా ఆశ కార్యకర్తను నియమించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి సురేష్‌కుమార్‌తోపాటు పలువురు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ‘జగనన్న సురక్ష’ లక్ష్యం


లబ్ధిదారుకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న మున్సిపల్‌చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు

చిట్వేలి/రైల్వేకోడూరు : సమస్యలను తక్షణం పరిష్కరించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కెఎస్ అగ్రహారం, పోలోపల్లి గ్రామ సచివాలయాలలో జరిగిన జగనన్న సురక్ష సమావేశాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సకల జనుల సంక్షేమమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. అనంతరం జనన, మరణ, 1బీ వంటి పలు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్ రాజు, వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, రాముడు, గ్రామ నాయకులు దేవరాజు, కృష్ణంరాజు, గుండాలరెడ్డి, ఎంపీడీఓ శివరామిరెడ్డి, తహశీల్దార్ శిరీషా తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దవటం : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని భాకరాపేటలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మేడా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం లబిద్దారులకు ఉచితంగా మంజూరైన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

సంబేపల్లె : ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ।జగనన్న సురక్ష॥ కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గురిగింజకుంట, గున్నికుంట్ల గ్రామాల సచివాలయ సమీపంలో ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ మహేశ్వరీబాయ్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మీ, ఉదయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమంలో నవశకం జగనన్న ప్రభుత్వం

లక్కిరెడ్డిపల్లె : సంక్షేమంలో నవశకాన్ని జగనన్న ప్రభుత్వ స్థాపించిందని జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎ.రెడ్డయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కస్తూరిరాజుగారిపల్లె, కురునూతల గ్రామాల్లోని సచివాలయం ఆవరణంలో వలంటీర్లు, గ్రామ ప్రజలు, మహిళలతో కలిసి జగనన్న సురక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ రంగస్వామి హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు.

ఒంటిమిట్ట : అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు, ధృవీకరణ పత్రాలు అందని ప్రజా సమస్యలకు జగనన్న సురక్షతో పరిష్కారం అవుతాయని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంటపంపల్లి గ్రామ సచివాలయంలో పంచాయతీ సర్పంచ్ బాదుల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడా హాజరై మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరు అయిన 667 పలు ధృవీకరణ పత్రాలను ఆయన పంపిణీ చేశారు.

రాజంపేట రూరల్ : బోయనపల్లె, పోలి అప్పరాజుపేటలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి సోదరుడు నియోజకవర్గనేత ఆకేపాటి అనిల్‌రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు సర్టిఫికెట్స్‌ను అందచేశారు.

గాలివీడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న జగనన్న సురక్షతో పేదలందరికీ రక్ష అని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి , జెసీఎస్ కన్వీనర్ ఖాదర్ మొహిద్దీన్, సర్పంచ్ చెన్నకేశవరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోపనపల్లె, గొట్టివీడు గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనేదే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు.

చిన్నమండెం : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందు కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తున్నదని సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మండల జేసీఎస్ అధ్యక్షుడు చుక్కా అంజనప్ప పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేశాపురం దేవళంపేట, బోనమల గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. అర్హులకు పలు రకాల సర్టిఫికెట్లను అందజేశారు.

ఓబులవారిపల్లె : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళాపక్షపాతి అని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం యల్లాయపల్లి సచివాలయం ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందజేశారు.

రాయచోటి అర్బన్ : సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తపల్లె ఉర్దూ హైస్కూల్ వద్ద మహబూబ్‌నగర్, కొత్తపల్లె సచివాలయాలకు సంబంధించిన ప్రజల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

విప్లవవీరుడు అల్లూరికి ఘన నివాళి


సంబేపల్లె: నివాళులర్పిస్తున్న విద్యార్థులు


రాజంపేట రూరల్: అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేడా, పోలా, ఆకేపాటి

రాజంపేట రూరల్: అల్లూరి సీతారామరాజు విప్లవ వీరుడని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్అండ్‌బీ సర్కిల్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఆకేపాటి అనీల్‌కుమార్ రెడ్డి, క్షత్రీయ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవ ఎప్పటికి మరువలేనిదన్నారు. అల్లూరి గొప్ప త్యాగశీలి అని కొనియాడారు.

అల్లూరి ఆశయాల సాధనకు స్ఫూర్తిదాయకంగా నిలవాలి

రైల్వేకోడూరు : అల్లూరి ఆశయాల సాధనకు పాటుపడుతూ స్ఫూర్తిదాయకంగా నిలవాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని టోల్‌గేట్ సమీపంలో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య తెల్లదొరల దోపిడీని ఎదిరించి దేశభక్తిని రగిలించిన నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు నిలిచారన్నారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సాయికిషోర్‌రెడ్డి, మండల నాగేంద్ర, సుబ్బరామరాజు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : అల్లూరి సీతారామరాజు గొప్ప విప్లవ నాయకుడని బీసీ వేదిక ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ పేర్కొన్నారు. బీసీ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, కొర్లకుంట కృష్ణ, పటేల్, సాదుల్లా ఖాన్, బసయ్య, రమణ, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం : ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంటు ఎస్. శ్రీనివాసరావు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామ రాజు ఒక మహోజ్వల శక్తి, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒకప్రత్యేక అధ్యయనం అన్నారు. అడిషనల్ కమాండెంటు కె. ప్రభుకుమార్, అసిస్టెంటు కమాండెంట్లు వి.కేశవరెడ్డి, పి.ఎస్.డి. ప్రసాద్, వి.జయ ప్రసాద్, కె. వెంకట్‌రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్వేలి : ఎం.రాచపల్లి క్షత్రియసేవా సంఘం యువత ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మానవత సేవాసంస్థ చిట్వేలిశాఖ ఆధ్వర్యంలో పేదలకు, యాచకులకు అన్నదానం చేశారు.

సంబేపల్లె : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అల్లూరి చిత్రపటానికి నివాళి అర్పించారు.

ఓబులవారిపల్లె : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజును విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ టి.యువరాజ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీరిషీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.


అల్లూరి విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల


చిట్వేలిలో నివాళులర్పిస్తున్న క్షత్రియ సంఘం నాయకులు


లక్కిరెడ్డిపల్లెలో అల్లూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ నాయకులు

ఆధార్ నమోదు శిబిరం పరిశీలన


ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న తహశీల్దార్ శ్రీధర్ రావు

పెనగలూరు : జగనన్న సురక్ష కార్యక్రమంలో సంక్షేమ పథకాలు అందని వారందరికీ అందించేందుకు సువర్ణ అవకాశమని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. మంగళవారం కట్టావారిపల్లి పంచాయతీలో ఎంపీడీఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో, ఈటమాపురం సచివాలయంలో తహసీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులుగా ఉండి సంక్షేమ పథకాలు అందని వారందరికీ వలంటీర్లు సర్వే చేసి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇన్కమ్, క్యాస్ట్ ఇతర సర్టిఫికెట్లను రుసుము లేకుండా అప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నామన్నారు. కట్టావారిపల్లి, ఈటమాపురం సచివాలయాలలో క్యాస్ట్ 366, ఇన్కమ్ 379. ఈటమాపురంలో ఆధార్ అప్‌డేట్ 47 మందికి, కట్టావారిపల్లిలో 25 మందికి చేశామన్నారు. ఆధార్ సెంటర్‌ను అప్పటికప్పుడే సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసి ప్రజలు దూరంగా వెళ్లకుండా ఆధార్‌కు సంబంధించిన ఏర్పాట్లను సురక్ష కార్యక్రమంలో చేస్తున్నామన్నారు.

మైక్‌సెట్ వితరణ

రాజంపేట రూరల్ : డీబీఎస్ పాఠశాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమేష్‌నాయుడు రూ.7వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను మంగళవారం వితరణ చేశారు. ఎంఈఓలు రఘునాథరాజు, సుబ్బరాయుడు, హెచ్ఎం డీవీ.సుబ్బయ్యకు అందజేశారు.

శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము
రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా.

E-Procurement Tender Dt: 14-07-2023
దేవస్థానమునకు 12 నెలల కాలమునకు అనగా 14.07.2023 నుండి 13.07.2024 వరకు కిరాణా సరుకులు సప్లయిచేయుట గాను E-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరముల కొరకు http://www.apeprocurement.gov.in వెబ్ సైట్‌లో Products Endowments Department Marketing నందు చూడగలరు.

ఇట్లు
సం/ శ్రీమతి పోలంరెడ్డి విజయ,చైర్మెన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సం/ శ్రీ డి.వి.రమణారెడ్డి కార్యనిర్వహణాధికారి



శ్రద్ధాంజలి

మంచికి మారుపేరుగా నిలిచి, మాకు నీ ప్రేమ ఆప్యాయతలను, అనురాగాలను, చిరునవ్వుతో పంచుతూ మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని మా నుండి దూరమైన కీ॥శే॥ రక్కాసి చెంగల్‌రెడ్డి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: రక్కాసి నారాయణమ్మ
కుమార్తెలు, అల్లుళ్ళు
మనుమలు, మనుమరాళ్ళు

కీ॥శే॥ రక్కాసి చెంగల్‌రెడ్డి గారు
తంబిళ్ళవారిపల్లె గ్రామం, అనంతరాజుపేట.
మరణం : 23-06-2023

పెద్దకర్మ : రైల్వే కోడూరు మం॥, అనంతరాజుపేట, తంబిళ్ళవారిపల్లెలోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుపబడును. కావున తెలియజేయడమైనది.